# అవి - ఇవి

'అడ్వర్టయిజ్ మెంట్లు'—అనగా ప్రకటనలు. పేపరేదైనా ఒకటి నూతనంగా పుట్టిందంటే ముందుదాంట్లో మనకు కొట్టొచ్చేటట్టు ప్రకటనలు కన్పిస్తాయి. వ్యాపారస్థులకు అశేష లాభం గడింపచేసేవి ఆ "ప్రకటనలే" పత్రికలకు ఆర్థికంగా చేయూత నొసగేవి అవే. ప్రకటనల ఆకర్షణశక్తి ననుసరించి వుంటాయి పైవిషయాలు.

ఈ ప్రకటనలను ఇంకా ఆకర్షవంతంగా చేయడానికి ఒక నూతన విధానం కనిపెట్టబడింది. అమెరికాలో పరిమళద్రవ్యాలు అమ్మే కంపెనీ వారు ఒక క్రొత్తరకం అచ్చుసిరా తయారుచేసి అందులో కొన్ని వాసనద్రవ్యాలు కల్పి ప్రకటనలను ముద్రింప చేస్తారట. చదువుతూవుంటే ఆ ప్రకటనా సువాసన పాఠకులు అనుభవిస్తూ వుంటారట.

ఇట్లే 'టీ' 'కాఫీ' ఇత్యాదయః ప్రకటనలకూ మొదలెడతారేమో శాస్త్రజ్ఞులు!

✲

"లోకమంతా తల్లక్రిందులు వ్యవహారమే!" అంటాం. వ్యవహారము తల్లక్రిందులైతేనే మనం ఇలా అడిపోస్తామే, అంతా తల్లక్రిందులైతే...

ఎల్సినోర్ అనే పట్టణముంది కాలిఫోర్నియాలో. పట్టణమంతా తల్లక్రిందులే—అచ్చటివారంతా నడిచేది తల్లక్రిందులుగానే! దీనికంతకూ కారణం లేకపోలేదు. వినవూగండి!

'హాబ్ క్రేవాన్' అనే 'ఒకపత్రికా రచయిత ప్రపంచం తల్లక్రిందులైపోయిందని భ్రమపడి, తానూ అలాగే ఎందుకుచేయరాదని తల్లక్రిందులుగా నడవడం తదితరపనులు యావత్తూ చేయడం మొదలుపెట్టాడట. తానొక్కడ్లోతే వనమెల్లా జరక్కపోతుందా? అప్పుడ్లో వాండ్లనంతా భయపెట్టి వాండ్లకూ అలా చేయండని ఉద్బోధించి, వారం రోజుల్లోకల్లా పట్టణమంతా తల్లక్రిందులుగా నడిచేటట్టు చేశాడట. ఈఅంటువ్యాధి అంతతో సర్దుకుంటే చాలా మేలే!!

✲

"తాతా! తాతా! పెండ్లి చేసుకుంటావా?" అంటే "నాకెవరిస్తారే పిల్లనూ! అంటాడట. చచ్చి చెడి ఎవరైనా ఇస్తే చేసుకోక వదలుతాడా? వదలడు.

అందులకు ఒక అవ్వే తార్కాణం.

యూరపుఖండంలోకల్లా వృద్ధురాలు. 105 సంవత్సరాల వయస్సుంటుంది. నల్గురు భర్తలను వరుసగా మ్రింగింది. 5 వ పెండ్లికెదురుచూస్తూ వుండి వుండి వివాహం చేసుకుందట ఈమధ్యనే.

✲

యుక్తాయుక్త విచక్షణలేకుండా 'ముద్దు పెట్టుకోవాకండి. దానివల్ల ఒకరినుంచి మరొకరిమాతిలోకి ఎవరిలో జబ్బువున్నా విష క్రిములు ప్రవేశించి రోగాలొస్తాయి. ముద్దుపెట్టుకోడానికిముందు డాక్టర్ సలహా తీసుకోడం మంచిదనికూడా ఒకాయన సలహాఇస్తున్నాడు.

✲

ప్లేటికొంపదీయ్యా- ఇదేమి ఎలుకల పోద య్యా నాయింట్లో- అంటాం— వుండదూమరి. ప్రపంచంలోవుండే మానవులకు రెట్టింపున్నదట ఈఎలుకజాతి.


✲

ఎక్కడా తెగవుండటటువంటి 1000 అడుగుల పట్టుదారాన్ని ఒకపట్టు పురుగు 3 రోజులలో తయారు చేస్తుందట.

---

# మాతృభాషా పజిల్స్ (రిజిష్టర్డు) నెం. 7

బహుమానములు రు. 1,600 క్షేమ రిక్త యు వెస్టెండ్ సెకండ్సు రిస్టువాచ్




## ముగింపు తేదీ 5-2-41

ఈ పజిలులో ప్లానును పోటీదారు యొక్క వరుసనెంబర్లు లాటరీవేసి అందులోవచ్చిన నెంబరుయొక్క పోటీదారునకు పై గడియారము బహూకరింపబడును.

| | | |
|---|---|---|
| మొదటి బహుమానము | ... | రు 1,000 |
| రెండవ | ,, ... | రు. 300 |
| మూడవ | ,, ... | రు. 200 |
| మెరిట్ | ,, ... | రు. 100 |

ప్రవేశరుసుము కూపను 1 కి రు 0-4-0.
5 కూపనులు పంపువారికి 1 రూ. మాత్రమే!

> యీ పజిలు తాలూకు కీ సొల్యూషన్ సీలుచేసి బెజవాడ ఆంధ్రా బ్యాంకులో డిపాజిట్ చేయబడియున్నది.

### ఆధారములు (అడ్డము)

1. మాతృభాషా పజిల్సువారి మాసపత్రిక
3. వసూలుతో నిమిత్తంలేకుండా నిర్ణయించిన ప్రకారము దీనియొక్క మొత్తమును మాపజిల్సులో పొందగలరు
6. ధ్వని
7. శ్రీరాముని సేవ
9. బొమ్మ
11. ఋషులు విశేషకాలము ఇందులో గడుపుదురు
12 మన్మదుడు
13. ఒక నక్షత్రము
15. జుట్టు
16. ఉత్తరములలో సాధారణముగా ముందు దీనిని [గురించి వ్రాయుదురు
17. కొండ
19. గ్రంథకర్త
21. సాధారణముగా ఇది చేయనిదే పవస్తువుకొనరు
22. అద్దములో చూచుకుంటేనేగాని విపులముగా [కనిపించదు
23. నూరు వేలు
24. దంతము

### ఆధారములు (నిలువు)

1. ధాన్యము కొలుచునది
2. పత్రికలద్వారా తెలుసుకొనబడునవి
3. పాఠశాల
4. హనుమంతుడు
5. నిజమైన దైవభక్తులు కాంక్షించునది
6. గౌరవము
8. పరోపకారమువల్ల లభించునది
10. పిండిని తయారుచేయు యంత్రము
12. స్త్రీలు కళ్లకు పెట్టుకొనునది
13. పిచ్చివానికి యిది స్థిమితముగా నుండదు
14. ఇది లేనివాడు మహాపురుషుడు
15. సంపద
18. భగవంతునకు సమర్పించు కర్పూరజ్యోతి
19. పెండ్లిగాని పడుచు
20. యమలోకాధిపతి
22. ఇది కాలిలో గుచ్చుకుంటే బాధపెట్టును

మా పజిలు నెం. 6 లో బహుమానములు పొందినవారిపేర్లు 18-1-41 తేదీన వెలువడిన "ఆంధ్రజ్యోతి"లో ప్రకటింపబడినవి.

అచ్చుకూపన్లు వలయువారు మాకు తెలియపర్చిన ఉచితముగా పంపెదము. మా అచ్చుకూపన్లమీదనే వ్రాయవలయునని నిబంధన లేదు. తెల్లకాగితములమీద గళ్లుగీసి, వ్రాసి, ఒక్కొక్కరు ఎన్నికూపన్లయినా పంపవచ్చును. సిరామాత్రమే ఉపయోగించవలెను. ఈ పజిలు తాలూకు కీసొల్యూషనున్నూ, బహుమానములు పొందినవారి పేర్లున్నూ, రాబోవు క్రొత్తపజిలు నెం 8 న్నూ, 15-2-41 తేదీన వెలువడు మాసంపాదకీయము "మాతృవాణి"లోనూ, "ఆంధ్రజ్యోతి"లోనూ, ప్రకటింపబడును. "మాతృవాణి"సంచిక వలయువారు రు 0-1-6 పోస్టు స్టాంపులు పంపిన ఉచితముగా అందజేయుదుము. మేము యిదివరలో ప్రకటించిన ప్రకారము మా "మాతృవాణి" సంచికను కొన్ని కారణములవల్ల మా పజిలుపోటీదార్లకు అందించలేకపోయినందులకు క్షమింప ప్రార్థన. పజిల్ నెం 6 రుసుములతోపాటు ఆణాబిళ్లలు పంపిన వారికి ఫీజువరికొలగోతప్పక పంపెదము—

ఇతర వివరములకు విడికూపన్లకు పజిలు నెం 6 బహుమానము పట్టికలకు!

**మాతృభాషా పజిల్సు (రిజిష్టర్డు), బెజవాడ.**

---

# 'బ్లాక్ హోల్' అబద్ధం

చరిత్ర అనేది ప్రపంచంలో నిజంగాలేదు. అన్నీ చరిత్రలే అని ఒకసుప్రసిద్ధ రచయిత అన్నాడు. ఎవరి యిష్టం వచ్చినట్లువారు చరిత్ర వ్రాస్తారు. ఒకేవిషయాన్ని ఒక చరిత్రకారుడు ఒక విధంగావ్రాస్తే మరొకడు దాన్ని తారుమారుగా వ్రాస్తాడు.

ఈ 'బ్లాక్ హోల్' ఉదంతం అటువంటిదే. బెంగాల్ నవాబ్ సిరాజుద్దౌలామ కళంకితపరచడానికి సృష్టింపబడిన గాథయిదియని ఇప్పటికి స్పష్టంగా అందరికీ తెలియడమైనది.

ఇంకమీద బెంగాల్ ప్రభుత్వ వుత్తర్వు ప్రకారం ఈపుక్కిడి పురాణంవుండే చరిత్ర పుస్తకాలు రాష్ట్రంలోని విద్యాలయాల్లో పఠనార్హములుకావు.

అబ్బా! ఇది ఒక్కటి ఫజ్లుల్ హక్ ప్రభుత్వం చేసిన మంచిపని!



అత్యుత్తమమైన
రంగూన్
వజ్రములకు
నవనాగరిక ఆభరణములకు, రజత
గృహోపకరణములకు
నమ్మకమైన స్థలము
"శేట్. బాబులాల్ జవార్
మల్ అండు కో"
మీ విశ్వాసములకు పాత్రులైన
నగల వర్తకులు.
"జయలక్ష్మి విలాస్"
చిన్న బజారు, BJN నెల్లూరు.
ఎనామల్ కలరు వేయబడిన, బంగారు గాజులు, ఉంగరములు
వెండి పట్టి-గొల్సు రకములు
తయారు చేయించువారు
వివిధ డిజైనుల, వెండి పట్టె గొల్సు
రకములకు మొత్త విక్రయదారులు

శ్రీ శాంతా మెటల్ &
రోల్డుగోల్డు నగలు.

మావద్ద వంకీవడ్డాణములు, చేతివంకీలు, గోహార్ జాక్ చైన్ రకాలు, గాజుల రకాలు, కాశీకాయ పూసలు, నాగరములు, రోజాబిళ్లలు, జడకుచ్చులు, చుట్టుకడియములు, గ్లాసుపట్టె కాపులు, ఉంగరములు, కాలరు పిన్నులు, బ్రోచీలు, ఇంకా వివిధములైన నగలు మీరు కోరిన ఫ్యాషనులో వెంటనే తయారుచేసి యివ్వబడును. ఒకతూరి ఆర్డరు యిచ్చినట్లయితే మీకే తెలియగలదు. కాంతిలో బంగారును యే మాత్రం తీసిపోదు. నల్లగా పోనేపోవు. గ్యారంటీ యివ్వబడును. పెద్ద నగలు అడ్వాన్సుమీద చేయబడును - వివరములకు.

శ్రీ శాంతా మెటల్ వర్క్సు,
Prop. నాగపట్ల మునెయ్యాచారి, & సన్స్.
జమ్మలమడుగు - కడపజిల్లా.




ఒకసారి "వెల్‌కమ్" బీడీ త్రాగిచూచిన దానిసువాసన, శ్రేష్ఠత మీకు తెలియగలదు—

రేడియో మార్టు
(కోమలవిలాస్ ఎదురుగ మిద్దెపైన)
ట్రంకురోడ్డు, నెల్లూరు.
గవర్నమెంటు సర్టిఫికేట్లుపొంది, అనుభవముగల రేడియో నిపుణులచే అన్నిరకముల రేడియోసెట్లు రిపేరు చేయబడును. క్రొత్త రేడియోలు, వాటిసామాన్లు, రేడియం బ్యాటరీలు కూడ సరసముగా దొరుకును.

ప్రతి మోతాదు-
ఇంజక్షనువలె పనిచేయును
ఎలిగర్ శామ్‌డల్
—జి—
అన్ని సెగలకు గంటలలో పనిచేయును.
రెండు మోతాదులలో సగము గుణము. నాల్గుమోతాదులలో పూర్తి గుణము. ఆరు మోతాదులలో శాశ్వత గుణము. పత్యం లేదు! పిచ్చికాకి లేదు!
సెగ వేరియా ఎంతకఠినమైనదైనను, ఎట్టిమొండిజాతిదైనను, ఎంతపాతదైనను, ఎంత భయంకరమైనను గంటలలో పనిచేయును. క్రొత్తవాటిలోగలుగు మరుసటి మంట నిముషములలో తగ్గును. గనేరియాను రూపుమాపి, ఇంద్రియమును గట్టిపరచి క్రొత్తరక్తమును పట్టించి మిలమిలలాడు తేజస్సు, ఉల్లాసము కలిగించును.
ఒక్క మోతాదు గల పెట్టె 1.కి రు 0—13—0. వీ. పి. చార్జీలు ప్రత్యేకము
సోల్ డిస్ట్రిబ్యూటర్సు: ఆణే అండు కో, బెజవాడ.
నెల్లూరుజిల్లాకు ఏజంట్లు:—పి. సుబ్బారావు & సన్సు, నెల్లూరు.
స్టాకిస్టులు:—డి. సుబ్రమణ్యం, కావలి; వెంకటేశ్వర అండ్ కో, నెల్లూరు; M. S. రామా ఫార్మసీ, ఆత్మకూరు; అల్లూరుడ్రగ్ స్టోర్సు, అల్లూరు; షేక్ మహబూబ్ హుస్సేన్, గూడూరు; యల్. గోకుల్ దాస్, పడుగుపాడు; అప్పా అండ్ కో, మద్రాసు; బెజవాడ మెడికల్ స్టోర్సు, బెజవాడ; రాధాకృష్ణ మెడికల్ స్టోర్సు, ఏలూరు; అజ్బాసియా మెడికల్ హాల్, కాకినాడ; ఎ. యస్. రావు అండ్ కో, బందరు; ది మెడికల్ హాల్, గుంటూరు; తెనాలి; రాజా పెద్ద సుబ్బారాయుడుగారు, నంద్యాల; తదితర ముఖ్యమైన మందులషాపులలో విక్రయం.



డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియున్ను, బలమున్ను
ఆరోగ్యము నిచ్చును.

ట్రేడ్ మార్కు

రిజిష్టరు 2480

కాకర్ల కామాక్షయ్యగారి
పక్షవాత నివారిణి డిపో.
మా భువనేశ్వరి గుళికలు పక్షవాతం, రుద్రవాతం, చచ్చు, తిమ్మెర్ల కుదిర్చి కోట్లకొలది జనులకు ఆపత్కాలములో ప్రాణదానమొసగి ప్రపంచ మంతటను ప్రసిద్ధి చెందినది. కాకర్ల కామాక్షయ్యగారి ఫోటోమార్కుగల ఔషధములు మాత్రమే వుపయోగించుడు.
యితరులు యిదేపేర్లు పెట్టుకొని మోసగించుచున్నారు గనుక ఫోటో ట్రేడ్‌మార్కు గమనించిచూడుడు.
8 రోజులకు భువనేశ్వరి గుళికలు, తైలం, కంటిమందు రు 6—0—0
కాకర్ల వెంకటప్పయ్య, నేటివ్ డాక్టర్, పక్షవాత స్పెషలిస్టు,
183 కాకర్లవారివీధి, నెల్లూరు.




సుప్రసిద్ధములగు మా 250 రకముల మందులును, ఔషధములును, మా పేటెంటు మా గ్రంధములును, "సుధ" యనెడి మా మాసపత్రికయు ప్రతిగ్రామమునందలియు, మా స్టాకిస్టులవద్ద కూడ దొరకును—
డాక్టరు. శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.
బెజవాడ (లేక) రాజమండ్రి.

నమ్మకమయిన నగల వర్తకులు
గుండాల పేరారెడ్డి
చిన్నబజారు - నెల్లూరు.
నమ్మకమగు బంగారు, వెండి
నగల వర్తకులు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడియున్నవి. లేనిచో ఆర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును




డాక్టరు. జె. రామయ్యశాస్త్రిగారి
లివర్ అండ్ స్ప్లీన్ స్పెసిఫిక్
బిడ్డల బిళ్లలు, బల్లలు వ్యాధులను
గ్యారంటీగా నివారించును
— వెలస్వల్పము గుణమధికము —
నెలమందు రు 5—0—0 లు మాత్రమే
డా॥ జె. రామయ్య శాస్త్రి అండ్ సన్స్,
ద్రోణంరాజువారివీధి, నెల్లూరు.

డాక్టర్ సి. ఎ. కె. చార్య

పల్సు స్పెషలిష్టు
బృందావనం,
నెల్లూరు.
ఆంధ్రదేశమందు నాడిని పరీక్షించి, సాధ్యాసాధ్యముల నిర్ణయించుటయందు అగ్రగణ్యులు, దీర్ఘవ్యాధి చికిత్సయందు నిపుణులు.
కన్సల్టేషన్ ఫీజు రు 1-0-0
టవున్లో ఇంటికివచ్చుటకు 2-0-0
గురువారం సాయంత్రంనుంచి, ఆదివారం సాయంత్రం వరకు నెల్లూరులో నుందురు.

ఉచితము.
మీరు గనోరియా (సెగ లేక వచ్చ కాక) అను వ్యాధి నుండి బాగుపడవలెనన మాచే వ్రాయబడిన:
"సెగరోగము"
అను పుస్తకమును చదువుడు. పోస్టు కర్చులకై 0-0-9 పోస్టు బిళ్లలు పంపినచో తమిళ్ నమే సుందరమగు పుస్తకము ఉచితముగా పంపెదము.
గనోరియా లేబరేటరీ,
నెల్లూరు.

కుష్ఠు బొల్లి : వగైరా
కుష్ఠు, బొల్లి, మేహము, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: శీఘ్రముగా ఉచితం బి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) ప్రొప్రయిటరు జి. వి. రెడ్డి, గోపాలపురం తూ॥ గో॥ జిల్లా.

నెల్లూరు జిల్లా

# కోఆపరేటివ్ బ్యాంకి (లిమిటెడ్.)

నెం. 2523

స్థాపితము — 1918. నెల్లూరు, బ్రాంచి: కావలి.


అధ్యక్షులు:

శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు (జమీందారు)

సేవింగ్సు డిపాజిట్లు రూ 1000-0-0 లు, అంతకు పైబడిన మొత్తము 6 మాసములు వాయిదాకు నూటికి సంవత్సరము 1-కి రూ 2-8-0 ల వడ్డీ చొప్పున హెడ్డాఫీసులోను, కావలి బ్రాంచిలోను తీసుకోబడును.

వివరములకు బ్యాంకి సెక్రిటరీ నెల్లూరుకి గాని, లేక బ్రాంచి మేనేజరు కావలికి గాని వ్రాయవలెను—

నెల్లూరు 7—12—40 } ఖం. కృష్ణారావు, సెక్రిటరీ.



నకలుమందులను చూచి మోసపోకుడు.

40 సంవత్సరములుగా ప్రఖ్యాతి జెందిన దివ్యామృతము




# అ మృ తాం జ న ము




## తామర మందు

సకలవిధములైన చర్మ వ్యాధులను రెండేపూతలతో నిర్మూలము చేయును



# గుండాల వెంకటసుబ్బారెడ్డి

చిన్నబజారు నెల్లూరు




నమ్మకమైన నగల వర్తకులు

బంగారు వెండి నగలు సిద్ధంగా దొరుకును



# PARALYSIS CURE

## పక్షవాతము, నకు





బొమ్మా కేశవులు
సంతపేట నెల్లూరు



**SALE! SALE! SALE! Reduced Sale Price Rs. 3-12-0**

జెంట్స్ లివర్ రిస్టువాచ్ నెం. 44



పూర్వపుధర రు. 8. ఇప్పటిధర రు. 3-12-0. స్విట్జర్లాండ్ దేశములో లివర్ సామానులతో చేయబడినది. ఒక్క నిమిషమైనను తేడా లేక కాలం సరిగా చూపును. ఇండియా అంతటను ఆ కేక వేలు యీనాటికి గడియారములు అమ్మి యుంటిమి. కాని యీలాంటిఏ ధరలకు అమ్మియుండలేదు. చేరియాయి ధరించిన బంగారపు ఆభరణమువలె యుండును. రోల్డుగోల్డు కేసు నెం. 44 రు 3-12-0. 3 సం॥ గ్యారంటీ.

వెస్టరన్ స్విస్ వాచ్ కంపెనీ, పోస్టుబాక్సు 68, మద్రాసు.

**Western Swiss Watch Co,**

*Direct Importers* POST BOX No. 68 MADRAS.



# మొదటి బహుమానం మీదే!

పోటీ పందెములో పాల్గొనేవారు వేలకొలదిగా ఆర్జించవచ్చు

ఈవారం తెలుగుపత్రికలలో జరిగే పోటీ పందెములలో సహాయంగా గెలుపొందడానికి మీకు అవకాశమిచ్చుచుండి.

## శబ్దార్థ చంద్రిక

[illegible] ... పూర్తి చేసి ... 888 పేజీల శబ్దార్థ చంద్రిక ... రు. 4-0-0 లు మాత్రమే. వి. పి. ... రు 5-0-0 ... వ్రాయండి.

ఆంధ్ర బుక్ సర్వీస్, కృష్ణా ... చెట్టివీధి, జి. టి. మద్రాసు

## * పత్రికల *
## విమర్శలు

మనరాష్ట్రంలోని వివిధ పత్రికలు వెలి బుచ్చిన అభిప్రాయములు యెలా వున్నవో పొక్కమారు చూడండి:

### ఇండియన్ యక్స్ప్రెస్

ఛాయాగ్రహణం మహోన్నత శిఖరాన్ని ముట్టింది. డైరక్షనూ, రంగ నిర్ణయమూ బాగావుంది. చిత్రము మొదటినుంచి తుది వరకూ అన్ని విషయాలలోనూ హద్దులు మీరకుండా ఆకర్షవంతముగా వుంది.

★

### జమీన్ రైతు

కథ సరళంగా నడిచింది, నీతివంతంగాకూడా వుంది. ఫోటోగ్రఫీ శబ్దమూ చెడలేదు, సంభాషణలు సహజంగా వున్నవి.

★

### వాహిని

చిత్రం అన్నివిధాల ఆకర్షవంతంగా వుంది. సంగీతం వుత్తమంగావుంది. పాటలు భావగర్భితములై ఉన్నవి. మాటలు చాలా తేలికగా చక్కని వ్యవహారికములో వడిచాయి.

★

### కాగడా

డైరక్టరు పి. పుల్లయ్యాగారు మరొక మంచి చిత్రం తయారుచేయగలిగి కృతకృత్యులయ్యారు. ప్రజాహృదయాన్ని కనిపెట్టినవారు కాబట్టి ఈచిత్రాన్ని యిలా తయారుచేయగలిగారు.

★

### ఫ్రీ ఇండియా

రాధగా శాంతకుమారి స్తుతిపాత్రమైన అభినయము ప్రదర్శించింది. కుటుంబరావు హుందాగా అభినయించాడు, అధునాతన విద్యావతిగా నటించిన భానుమతి సహజాభినయానికి అగ్రతాంబూలం యివ్వవలసి వుంటుంది.

★

### త్రిలిజ్ఞ

పుల్లయ్యగారు యీచిత్రం డైరక్టు చేయుడములో కొత్త పోకడలు పోయారు. శాంతకుమారి, రాజు మొదలయినవారు చాలా చక్కగా నటించారు. సాంఘిక చిత్రాలలో మనకు మరొక మంచిచిత్రం వచ్చినందుకు ఆంధ్రులు సంతోషించవలసినది.

★

### ప్రజామిత్ర

డైరక్టరు పుల్లయ్యగారి అనన్య సామాన్య ప్రతిభ ఈచిత్రమందు అడుగడుగునా ప్రస్ఫుటమవుతున్నది. చిత్రమంతా జనానురంజకంగా చేయబడింది. అన్నివిధాలా శోభాయమానంగా తయారుచేయబడిన ఆదర్శప్రాయ చిత్రమని అనిపించింది "ధర్మపత్ని"

★

రెండవ
వా
ర
ము



పాతివ్రత్య ప్రభావాన్ని వెల్లడించే
ఉత్తమ సాంఘిక చిత్రం

# ధర్మపత్ని

మొదటివారంలో

కొన్ని వేలమంది చూచి ఆనందించారు. మీరూ వెంటనే వెళ్లి చూడండి

శాంతకుమారి, భానుమతి, పెద్దాపురంరాజు, బేబీ లక్ష్మీ, విమల, హేమలతాదేవి, హనుమంతరావు, కుటుంబరావులు అతి సహజంగా యీ చిత్రంలో నటించారు.

★

## ప్రదర్శనలు

| | | | |
|---|---|---|---|
| శ్రీ గజలక్ష్మి టాకీస్ | రాజమండ్రి | బృందావన్ టాకీస్ | మచిలీపట్నం |
| శ్రీ రాజేశ్వరీ టాకీస్ | సికింద్రాబాద్ | దుర్గాకళామందిరం | బెజవాడ |
| శ్రీ కృష్ణ సినిమా | విజయనగరం | శ్రీ సత్యనారాయణ టాకీస్ | తెనాలి |
| సెలెక్టు టాకీస్ | విశాఖపట్నం | పాండురంగ టాకీస్ | ఏలూరు |
| సినిమా మెజస్టిక్ | కాకినాడ | సరస్వతీ టాకీస్ | గుంటూరు |

మద్రాస్ పారగన్ టాకీస్‌లో విడుదల అయింది

ఈ నగరములలో విడుదల తేదీకై ఎదురుచూడండి:

బెంగుళూరు, కర్నూలు

నెల్లూరులో ఫిబ్రవరి రెండోవారంలో గమనించండి.

డిస్ట్రిబ్యూషన్ వివరములకు:

ఫేమస్ ఫిలిమ్సు సర్క్యూట్, నెల్లూరు.

... N. V. Ramanayudu, Zamin Ryot Power P..., 168 Danduvari St. Nellore,